18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 28 అక్టోబర్ 2024 పేజీలు : 9

ధూమ్ ధామ్‌గా ప్రజల్లోకి దూసుకుపోతున్న

# ప్రభుత్వ చీఫ్ విప్ మహేంద్రుడు



3 లో

★ పాత క్యాడర్ కోరిక మేరకు అందరిని పలకరిస్తున్న పట్నం
★ పట్నం పలకరింపు తో ప్రజల్లో, క్యాడర్ లో నూతన ఉత్తేజం
★ బలమైన క్యాడర్‌ను సంపాదించుకున్న పట్నం

## తూ...తూ మంత్రంగానే తుర్కయంజాల్ మున్సిపాలిటీలో

# అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు

▶▶ తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో విచ్చలవిడిగా అక్రమ షెడ్డు నిర్మాణాలు ▶▶ చోద్యం చూస్తున్న హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులు.
▶▶ తూ...తూ.. మంత్రంగానే అధికారుల చర్యలు ▶▶ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 27) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ షెడ్ నిర్మాణాలు విచ్చలవిడిగా చేపడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు ఉపేక్షించేది లేదని చెప్పే కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్ళ ముందే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా... చెడ్ నిర్మాణదారులకు తలొగ్గి చర్యలు తీసుకోలేనీ పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 అవార్డులో ఇంజాపూర్ గ్రామం నుండి హయత్ నగర్ వెళ్లే రహదారిలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్ ను నిర్మిస్తున్నారు. షెడ్ నిర్మాణాలకు హెచ్ఎండిఏ, మున్సిపల్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అక్రమ నిర్మాణాదారులు హెచ్ఎండిఏ అనుమతుల కోసం లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందనీ టౌన్ ప్లానింగ్ అధికారులను మేనేజ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అధికారులకు అక్రమ నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు అందినా... అధికారులు మాత్రం తూ.. తూ మంత్రంగా నోటీసులు ఇచ్చి అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో అక్రమ నిర్మాణాదారులు రెచ్చిపోయి యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు అధికారులు తీసుకొని మున్సిపాలిటీకి ఆదాయాన్ని పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## కట్టల మాటున అక్రమ కట్టడాలు

▶▶ మేము మోనార్కులం మేము అనుమతి లేకున్న నిర్మిస్తాంలి
▶▶ మేడ్చల్ పురపాలక సంఘంలో అక్రమ నిర్మాణాలు
▶▶ ముడుపుల కోసమే మౌనం ▶▶ పట్టించుకోని టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి ▶▶ ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే
▶▶ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పర్యవేక్షణ కరువులి
▶▶ రాధాకృష్ణరెడ్డి మేడ్చల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ ఆదాయానికి గండే ! - భవన నిర్మాణాలలో కౌన్సిలర్ల వసూళ్ల జోరు




3 లో

సామాన్యుడు చిన్న ఇల్లు కట్టు కుంటే సవాలక్ష నిబం ధనలు పెట్టే అధి కారులు... బడా బాబుల అక్ర మంగా భారీ భవ నాలు నిర్మిస్తున్న సంబంధిత టౌన్ ప్లాన్ సూపర్వైజర్ రాధా కృష్ణారెడ్డి కన్నెత్తి చూడడం లేదని పలువురు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగు తుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వాటి జోలికి వెళ్లాలంటే జంకు తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో పుట్ట గొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ 2 కి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుని సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్ 4, జీ ప్లస్ 5, అక్రమ అంతస్తులపై పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలు జోరు కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మేడ్చల్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 27)

# యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

★ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాకవి గాయకుడు గోరేటి వెంకన్న




పూడూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 27)ః స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ప్రజాకవి గాయకుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో వీరభద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు అని కొనియాడారు. మిగతా 3లో

# మిని ఫంక్షన్‌హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27) ః నూతన మిని ఫంక్షన్‌హాల్‌ను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో మల్గారి లక్ష్మిభాగ్యమ్మమల్లారెడ్డి జ్ఞాపకార్ధంగా నూతనంగా నిర్మించిన మిని ఫంక్షన్‌హాల్‌ను ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామంలో వారి కుటుంబ సభ్యులు వేదపండితులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ వేడుకలకు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దామరిగిద్ద పరిధిలో ఉన్న నాలుగు గ్రామాల ప్రజల సౌకర్యర్థాంగా నూతనంగా మిని ఫంక్షన్‌హాల్ నిర్మించడం గొప్ప విషయ మన్నారు. రమణారెడ్డి బ్రదర్స్‌ను అభినం దిస్తున్నట్లు తెలిపారు. ఈ మిని హాల్ పేదలకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. ప్రజలందరూ తమ శుభాకార్యాల కోసం మిని ఫంక్షన్‌హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు వచ్చిన పెద్దలందరిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగం శివనాందం, బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు పి.ప్రభాకర్, జిల్లా బీజేపీ యువనాయకుడు మల్గారి వైభవ్‌రెడ్డి, న్యాయవాధి మల్గారి దీనేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకటేశం, ఎల్లయ్య, మాజీ సర్పంచులు ఎన్ను జంగారెడ్డి,సామ మాణిక్యరెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, పెద్దోళ్ల దయాకర్, దేవుని శర్వలింగం, సుదర్శన్, శివకుమార్, ప్రభాకర్, ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం : కందాల బల్దేవ్ రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 27) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అలుపెరుగనిపోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవ్ రెడ్డి అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని నందిని రెస్టారెంట్ లో ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడి, తమ ఆస్తులను, ప్రాణాలను పోగొట్టుకున్న ఉద్యమకారులను, వారి కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో పేర్కొన్న విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, ఉచిత బస్సు సౌకర్యం వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే కేసీఆర్ అధికారానికి దూరమయ్యారని అన్నారు. ప్రస్తుత అధికార ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా అదేవిధంగా వ్యవహరిస్తే కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై దీపావళి లోపు ప్రభుత్వం ప్రకటన చేస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్ , దక్షిణ తెలంగాణ అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, టీయూఎఫ్ తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్, నాయకులు గౌని వీరస్వామి గౌడ్, టీఎన్ దాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో డివిజన్లో అభివృద్ధి పథంలో నడిపించుకుందాం : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) దక్షిణ కొరియా పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని మైలార్దేపల్లి లోని వారి నివాసంలో ప్రేమావతి పేట్,వాంబే కాలనీ,ఆపుకో కాలనీ, మార్కండేయ నగర్, పద్మశాలి పురం, సాయిబాబా నగర్ కాలనీ, బాబుల్ రెడ్డి నగర్ కాలనీలోని కాంగ్రెస్ కార్యకర్తలు,సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో ఉన్న పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# విద్యారంగాన్ని ప్రతిష్టపరిచేది ఉపాధ్యాయులే

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్





శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 27) : శంషాబాద్ మండలంలో టీఎస్ యుటిఎఫ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లలంతా పేద పిల్లలే పిల్లలు ఉంటేనే మనం ఉంటాం ప్రభుత్వ బడులను కాపాడేది ప్రభుత్వం మరియు ఉపాధ్యాయులు, ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయ శ్రేయస్సు కోసం టిఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ అన్నారు శంషాబాద్ మండలం లో జడ్పీహెచ్ఎస్ తొండుపల్లి పాఠశాలలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని ఆ సంఖ్యను పెంచే దిశగా నూతన కమిటీ కృషి చేయాలని కోరారు అనంతరం నూతన కమిటీ ఎన్ను కున్నారు ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి మేడం గారు పరిశీలకులుగా గోపాల్ నాయక్ గారు వ్యవహరించారు మండల నూతన కమిటీ అధ్యక్షులుగా నూతన అధ్యక్షులు దార బాలరాజు మాట్లాడుతూ గత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మానుయేల్ సురేష్ గార్ల సహాయ సహకారాలు తీసుకొని ముందుకెళ్తామని యుటిఎఫ్ అడుగుజాడల్లో బాధ్యతలు హక్కుల గురించి పోరాడుతామని ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని జిల్లా కమిటీ తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ గారు జిహెచ్ఎంలు మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శంషాబాద్ మండల శాఖ నూతన కమిటీ ప్రెసిడెంట్ . డి బాలరాజు జనరల్ సెక్రెటరీ. ఎస్ నానువైస్ ప్రెసిడెంట్. కె .శ్రీనివాస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ .ఎం లక్ష్మి,ట్రెజరర్. డి. వెంకటేష్ సెక్రటరీస్,పి శ్రీనివాస్ పి మంజుల సరళ జ్యోతి పరమేశ్వర్ రెడ్డి

స్వర్ణలత ఉమెన్ వింగ్ కన్వీనర్స్. పి సుమన ఎస్ విజయ ఎడిట్ కమిటీ కన్వీనర్ వి. శారదా దేవి. నెంబర్. ఏ. విజయలక్ష్మి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్స్ టి శ్రీనివాస్ మెంబర్. సి మాధవిఓట్ కన్వీనర్ పి స్ భాస్కర్జిల్లా కౌన్సిలర్స్ పి రాములు సిహెచ్. మధుసూదనాచారి



## మాడ్గులలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సూధిని ధర్మారెడ్డి స్మారకార్థం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం హైద్రాబాద్ నాగోల్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా హైద్రాబాద్ నక్షత్ర ఆసుపత్రికి చెందిన వైద్యబృందం ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నితిన్, డాక్టర్ రమనీ, మా ఇఎన్‌టి ఆసుపత్రి, హెల్త్ ఆన్ యూఎస్ ఆసుపత్రి వైద్యసిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు తరలిన మాలమహనాడు నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన మాలల ఆత్మగౌరవ సభకు నందిగామ మండలం నుండి మాలమహానాడు నాయకులు తరలివెళ్ళారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి నందిగామకు చేరుకున్న నాయకులు ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలుపుదల చేయాలని నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రత్యేకంగా సమకూర్చుకున్న వాహనాలలో ఆత్మగౌరవసభకు తరలివెళ్ళారు. తరలినవారిలో మాలమహనాడు నాయకులు ఏకుల వెంకటయ్య, లింగం, ప్రభయ్య, ఏకుల జంగయ్య, ఏకుల రవి, గణేష్ ,పూర్ణం శ్రీకాంత్ , సంపత్ ,బిస బాల్ రాజ్ , కరుణాకర్, శ్రీనివాస్, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

# దుర్గామాత దేవాలయాన్ని పునరుద్దరణ చేయుటకు పూజలు చేసిన గ్రామస్థులు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) హైదర్ గూడా లోని అతి పురాతనమైన దుర్గామాత దేవాలయన్ని పునరుద్ధరణ చేయుటకు గణపతి, నవగ్రహ పూజ, అభిషేకం,హెూమం చేసి గర్భాలయంలో ఉన్నటువంటి పురాతన విగ్రహాన్ని గోమాత ద్వారా తీసిన పూజరులు మహేష్ పంతులు భవాని పంతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలు శెట్టి గారి వసంత రావు సుజాత దంపతులు, శెట్టి గారి రమేష్ శెట్టి గారి నరేందర్ ( చిన్న) కుటుంబ సభ్యులు పూజలో పాలుగోన్నారు

ఈ పూజా కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి నారగూడెం మల్లారెడ్డి మ్యాడం రామేశ్వరరావు మ్యాడం మధు మొండ్రా నరసింహా భక్త సమాజం అధ్యక్షులు బర్ల మల్లారెడ్డి మొండ్రా కొమురయ్య వనం నరసింహ షాబాద్ విజయ్ కుమార్ మ్యాడం జెవంత్ కుమ్మరి కళావతి రవి శ్రీను హరి శ్రీశైలం కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మ గౌరవసభకు తరలిన మాల మహానాడు నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించతలపెట్టిన మాలల ఆత్మగౌరవ సభకు ఆమనగల్లు మండలం నుండి మాలమహానాడు నాయకులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి పట్టణ కేంద్రానికి చేరుకున్న నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణను నిలుపుదల చేయాలని నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా సమకూర్చుకున్న వాహనాలలో నాగర్‌కర్నూల్‌కు తరలివెళ్ళారు. తరలినవారిలో మాల మహానాడు నాయకులు కాలే మల్లయ్య, లండం చంద్రయ్య, గోరటి నర్సింహా, చెట్టిమల్ల చెన్నకేశవులు, కాలే మల్లేష్, సూరిగమల్ల శేఖర్, కోరే రవి, మద్దెల మల్లేష్, దొడ్డి పరమేష్, గోరటి భరత్, లండం మల్లేష్, నీరటి సురేష్, చెట్టిమల్ల ప్రశాంత్, కోరే చెన్నకేశవులు, లండన్ రాఘవేందర్, శివ తదితరులు ఉన్నారు.

# కట్టల మాటున అక్రమ కట్టడాలు

- మేము మోనార్కులం మేము అనుమతి లేకున్న నిర్మిస్తాం
- మేడ్చల్ పురపాలక సంఘంలో అక్రమ నిర్మాణాలు
- ముడుపుల కోసమే మౌనం
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి
- ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే
- టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పర్యవేక్షణ కరువులి
- రాధాకృష్ణరెడ్డి మేడ్చల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్గా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ ఆదాయానికి గండే !
- భవన నిర్మాణాలలో కౌన్సిలర్ల వసూళ్ల జోరు...

**సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు... బడా బాబుల అక్రమంగా భారీ భవనాలు నిర్మిస్తున్న సంబంధిత టౌన్ ప్లాన్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి కన్నెత్తి చూడడం లేదని పలువురు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వాటి జోలికి వెళ్లాలంటే జంకుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ 2 కి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుని సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్ 4, జీ ప్లస్ 5, అక్రమ అంతస్తులపై పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలు జోరు కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.**




మేడ్చల్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 27) : మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలువురు కౌన్సిలర్ల ఇలాకాలో అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్ లు యదేచ్ఛగా నిర్మిస్తున్నప్పటికి మేడ్చల్ పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్ల నిర్మాణాలు నిర్మించడంతో బిల్డర్లు రెచ్చిపోయి పురపాలక సంఘం అనుమతి లేకపోయినప్పటికి ఐదు అంతస్థులకు పైగా భవనాలు నిర్మిస్తున్నారు. బిల్డర్లు తమ అమౌంట్ ను ప్రైవేటు వ్యక్తుల నుంచి ఇల్లుకి ఇంత నిర్మిస్తాం, ఇన్ని ఫీట్లకు ఇన్ని డబ్బులు అవుతాయి. పురపాలక సంఘం అనుమతితో పని లేదని బిల్డర్లు భవననిర్మాణ యజమానులను బుకాయించి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు సైతం తప్పడం లేదు. ముందుగా డబ్బులు తీసుకుని అక్రమభవనాలు, అక్రమ గోడౌన్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురపాలక సంఘం అనుమతితీసుకున్న తర్వాతనే భవనాలు నిర్మించాలి. కానీ ఇవేమి లేకుండానే అక్రమ నిర్మాణదారులు ఇష్టానుసారంగా భారీ భవనాలను నిర్మిస్తున్నారు. అక్రమ భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని పురపాలక సంఘం అధికారులు హెచ్చరిస్తున్నప్పటికి బిల్డర్లు తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఇక చెల్లదు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అనుమతి ప్రకారం ఇంటి నిర్మాణాలు చేపట్టకపోతే ఆ నిర్మాణాలు నేలమట్టమే. గృహ నిర్మాణం అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అనుమతి రాకుంటే వచ్చినట్లు భావించి ఇళ్లు నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టౌన్ ప్లానింగ్ శాఖ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడంతో పురపాలక శాఖకు వారిగా ప్రభుత్వాదాయానికి వారే దగ్గరుండి గండి కొట్టిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయినా వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక శాఖ పరిధిలో గృహ నిర్మాణ అనుమతులను టీఎస్ బీపాస్ ద్వారా తీసుకుని ఆ తర్వాత నిర్మాణాలను చేపట్టాలని చట్టం తెలుపుతున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి అండదండలతో అవేమీ పట్టించుకోకుండా అనుమతులను తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమత్తి తీసుకోవాలంటే ప్లాటుకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉంటే సత్వరమే సంబంధిత అనుమతులు ఇస్తారు. ఆర్ అండ్ బీ అధికారులు స్థలాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి అన్ని సవ్యంగా ఉంటే పురపాలక శాఖ కమిషనర్ లాగిన్ కు పంపిస్తే సంబంధిత నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తారు. ఈ అనుమతి పొందిన మేరకే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం కాకుండా చట్టవిరుద్ధంగా ఇళ్ల నిర్మాణం జరిగితే మూడు రోజుల్లోనే ఆ ఇంటి నిర్మాణం కూల్చి వేసి నిర్మాణ ఆస్తి విలువలో 25 శాతం భవన నిర్మాణం యజమాని నుంచి సంబంధిత శాఖ వసూలు చేస్తారు. ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే నిషేధిత ఆస్తి జాబితాల్లో దాన్ని చేర్చి విద్యుత్, నల్లా కనెక్షన్ తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర సేవలను నిలిపివేస్తారు. ఇళ్లను తనిఖీ చేసేందుకు వెళ్లినప్పుడు అనుమతులు అతిక్రమించిన నిర్మిస్తే ఆ నిర్మాణానికి సంబంధించి ఫోటోలు తీసి వీడియో రికార్డు చేసి పంచనామా చేస్తారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా రెండు, మూడంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. కౌన్సిలర్లతో పాటు బిల్డర్లు, అక్రమ భవన అంతస్తులు నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులను మచ్చిక చేసుకుని ఇష్టానుసారంగా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికైన మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణాలు, గోడౌన్ లపై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు మేడ్చల్ టౌన్ ప్లాన్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డిపై జిల్లా ఉన్నతాధికారులను క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు మేడ్చల్ పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.









## ధూమ్ ధామ్‌గా ప్రజల్లోకి దూసుకుపోతున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేంద్రుడు



పట్నం మహేందర్ రెడ్డికి బంబాపూర్‌లో స్వాగతం పలుకుతున్న నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్, మాజీ మంత్రి ఐన పట్నం మహేందర్ రెడ్డి మళ్ళీ ప్రజల్లో చొచ్చుక పోవడంతో తమ క్యాడర్‌తో పాటు ప్రజల్లో నూతన ఉత్తే జం కనిపిస్తుంది. వివిధ కారణాలతోని కొన్ని నెలల క్రితం వరకు కొన్ని కొన్ని సందర్భలలో దూరం దూరంగా ఉన్న పట్నం చీఫ్ విఫ్ బాధ్యత లు చేపట్టగానే జోరు పెంచారు. ఉమ్మడి రంగ రెడ్డి జిల్లాలో ఎక్కడనైన తిరగ వచ్చు అని ఇటీవల నే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడం తో ప్రజల్లో చొచ్చుక పోహే మనస్తత్వం ఉన్న పట్నం మరింత జోరు పెంచారు. మహేందర్ రెడ్డి కి బలంగా ఉన్న పాత క్యాడర్ కోరిక మేరకు మూడు రోజుల క్రితం తాండూరు ప్రాంతంలో సుడి గాలి పర్యటనలు చేశారు. తాండూరు టౌన్ తో పాటు పెద్దేముల్, యాలల, బషీరాబాద్, తాండూరు, మండలాల్లో తిరిగి పలువురు నేతల ఇళ్ళ దగ్గరకు వెళ్లి కలిశారు రెండు రోజుల క్రితం వికారాబాద్ సెగ్మెంట్ లోని వివిధ చోట్ల జరిగిన శుభ కార్యక్రమలలో పాల్గొన్నారు తాజాగా ఆదివారం నాడు కూడా తాండూరు లో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. తాండూరు ప్రాంతం లో పట్నం మహేందర్ రెడ్డి కి అన్నీ చోట్ల బలమైన క్యాడర్ ఉన్నదని చెప్పవచ్చు ప్రస్తుతం పట్నం కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న గతంలోని బి ఆర్ ఎస్ పార్టీ క్యాడర్ పట్నం కు టాచ్ లోనే ఉన్నారు మిగితా పార్టీ లకు చెందిన వారు కూడా పట్నం తోని బాగానే ఉంటారు డబుల్ గేమ్ ఆడే కొందరి నేతల పరిస్థితే అగమ్య గొచరంగా మారుతుంది. పట్నం తాండూరుకు రాగానే కొందరు నేతలు ఆయన చుట్టూ ఉంటారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాగానే ఆయన చుట్టూ ఉంటారు. ఇద్దరు ఇక్కడ ఉన్నప్పుడు వారి పరిస్థితి ఆయో మాయంగా మారుతుంది. కొందరు ఇద్దరి దగ్గరకు వెళ్లకుండా, వెళ్లిన ఫొటోస్ దిగకుండా దూరంగా ఉంటున్నారు. ఏది ఏమైనానప్పటికి ముమ్మందు పరిస్థితి రకరకాలుగా ఉంటుందని ఎక్కడ చూసిన చర్చ జరుగుతుంది.

## యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

మట్టిని ముట్టిన చేతులతో స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ చేయడం తన అదృష్టమని అన్నారు. ప్రపంచ దేశాలలో భారత కీర్తిని ప్రతిష్టించిన ఉత్తముడు అని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు విద్యార్థులు యువత నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, వీరభద్ర యూత్ అధ్యక్షులు రఘు పంతులు, విగ్రహ దాత శైలజ, నాగేశ్వరరావు, శ్రీనాథ్, భాస్కర్ రెడ్డి, శ్రీమన్నారాయణ, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ ఆలీ, మాజీ ఎంపిటిసి నర్సింలు, రఘు పంతులు, బిజెపి నాయకులు రవీందర్, నీరటి నరసింహులు, వీరన్న, వీరేశం, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Bappan Nath, S/o Nripendra Chandra Nath, R/o H.No.1-68/2, Near Anganwadi School, Kandlakoya Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. Also mention in Aadhar Card and Pan Card my father original Name was Nripendra Chandra Nath. Unfortunately my father name wrongly mention as **NIPENDRA CHANDRA NATH** instead of NRIPENDRA CHANDRA NATH in my passport vide No.M2372140

# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ గుడి స్థలాన్ని కబ్జా



★ మీర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 27):మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల పరిధిలో మీర్పేట్ కార్పొరేషన్ లో గల మిథిలా నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి స్థలానికి గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి భూమిని కేటాయించారని, కానీ ఇప్పుడు మీర్పేట్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి పార్టీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ సేవాలాల్ మహారాజ్ స్థలాన్ని కాజేసి ఆ స్థలంలో ఇండిపెండెంట్ ఇల్లు నిర్మించుకుంటున్నారని, బంజారా సేవా సంఘం ఆరోపించారు. ఈ విషయంపై మేయర్ ను అడగగా సమాధానం ఇవ్వడం లేదని నా ఇష్టం నేను ఏమైనా చేసుకుంటా అని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. బంజారా సంఘం వాళ్లు అడిగితే మీకెందుకు అని సమాధానం ఎటకారంగా చెబుతున్నారని అన్నారు. అట్టి స్థలంలో ఉన్న సేవాలాల్ మహారాజ్, దుర్గామాత విగ్రహాలను, హోమ గుండాన్ని, తొలగించారని ఇందులో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కమిటీ హాల్ కొరకు కేటాయించినటువంటి నిధులను దుర్వినియోగం చేస్తూ సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని పలువురు సంఘ నాయకులు మండిపడారు. ఇట్టి కబ్జా విషయంలో కేవలం మేయర్ మాత్రమే ఉన్నారా...? బి ఆర్ ఎస్ నాయకులు అందరూ ఉన్నారా...? అనేది ఆలోచించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా బంజారా సంఘం నాయకులు అందరూ కలిసి భారీ ఎత్తున నిరసన తెలపడం జరుగుతుందని హెచ్చరించారు. శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం వారు పత్రికలకు ప్రకటనలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ మహిళలు,బంజారా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ కొత్త మండలాన్ని వెంటనే ఏర్పాటుచేయాలి

★2023 జూన్ 28న గత బిఆర్ఎస్ ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసినా మండల ఏర్పాటులో జాప్యమెందుకంటున్న అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు






మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): మాడ్గుల మండలంలోని 16 రెవెన్యూ గ్రామాలలో 9 రెవెన్యూ గ్రామాలతో ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 జూన్ 28న గెజిట్‌ను విడుదల చేసి ప్రజల నుండి అభ్యంతరాలు, అభిప్రాయాలు తీసుకున్నప్పటికి మండల ఏర్పాటు ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా వుందని ఇర్విన్ గ్రామ వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతంలో రహదారులు మెరుగుపడి సమీప గ్రామాలు, తాండాలు అభివృద్ధి చెందుతాయని, గత ప్రభుత్వం గెజిట్ విడుదల చేసి సుమారు యేడాదిన్నర కావస్తున్నా నేటికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు కొత్త మండల ఏర్పాటుపై ఎలాంటి ప్రకటన, స్పష్టతనివ్వకపోవడం ఎంతవరకు సమంజసమని వారు పేర్కొంటున్నారు. గత కొన్ని నెలల కిందట ఇర్విన్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన భవనాలను అధికారులు పరిశీలించడం జరిగిందని వారు వివరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అఖిలపక్ష నాయకులు సమావేశమై ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేసేవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు, ఇర్విన్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పట్టుదలతో కృషి చేస్తే సాధించనిది అంటు ఏమి లేదు : డాక్టర్ బాణావత్ భీమ్లాల్‌నాయక్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27) : విద్యార్థులు తమ ఉన్నతమైన ఆశయ సాధనకోరకు పట్టుదలతో కృషి చేస్తే సాధించనిది అంటు ఏది ఉండదని బాణావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ భీమ్లాల్‌నాయక్ అన్నారు. మండల పరిదిలోని గడ్డమీది తాండ గ్రామ పంచాయతీ ఆర్లకుంట తాండాకు చెందిన బాణావత్ విష్ణ శారదల కుమార్తె బాణావత్ మంజుల ఎంబిబిఎస్‌లో విజయం సాధించి పటాన్‌చర్వు మహేశ్వర్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు కైవసం చేససుకుంది. మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని మంజులను ఆదివారం బాణావత్ చందు చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ బాణావత్ భీమ్లాల్‌నాయక్ ఆర్లకుంట్ల తాండా చేరుకోని మంజులకు అభినందనలు తెలుపుతూ విద్యార్థినికి మనోధైర్యాన్ని అందిస్తు విధ్యార్థిని మంజుల చదువుల ఖర్చుల నిమిత్తం ప్రోత్సాహకంగా 3వేల రూపాయలు అందజేవారు. అనంతరం విద్యార్థిని మంజుల తల్లిదండ్రులు బాణావత్ శారద విష్ణులను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్బంగా డాక్టర్ భీమ్లాల్‌నాయక్ మాట్లాడుతూ గ్రామ పరిధిలో అమ్మాయిలు ఇలాగే ఒకరి స్పూర్తితో ఒకరు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాణావత్ భీమ్లాల్, ఎన్ఎస్‌యూఐ మండల అద్యాక్షులు రమేష్ నాయక్, పాత్లావత్ కిషన్, రాత్లావత్ చక్రి, పాత్లావత్ దశరథం, నేనావత్ శ్రీను, బాణావత్ శ్రీరామ్, రమేష్, అభి, శ్రీను, రామ్, శ్రీరామ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేశారు.. ప్రహరీ కూల్చారు

## కొత్తూరు బీఆర్ఎస్ నాయకుడిపై ఫిర్యాదు – కేసు నమోదు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 27) : భూమి విషయంలో తమను చాలా కాలంగా ఇబ్బందులకు గురిచేయడమే కాకుండ తమ భవనానికి సంబంధించిన ప్రహరీ గోడను సైతం కూల్చివేశారని ఆరోపిస్తూ బాధితులు కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్ యాదవ్, తదితరుల పై అయిలపై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో తుప్పర రాములు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించాడు. కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ భర్త దేవేందర్ యాదవ్‌తో పటు మేకల రాఘవేందర్ యాదవ్, చాకలి లక్ష్మణ్, మరికొందరు తమ ప్రహరీ గోడను కూల్చివేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా సదరు స్థలం విషయంలో సమను వేధిస్తున్నారని, దళితులమని తమపై దౌర్జన్యం చేస్తున్నారని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు



ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ భర్త బాతుక దేవేందర్ యాదవ్‌తో పాటు పలువురిపై కేసునమోదుఅయినట్లు తెలుస్తుంది.

## హిందీ ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

రూపాదేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) శివారంపల్లి కి చెందిన రూపాదేవి హిందీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రస్తుతం రూపాదేవి శివరాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. 'రాజేంద్ర యాదవ్ కె కథా సాహిత్య మే చేతనా కే ఆయాం' అనే అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేయగా.. ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని శారద తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెకు అభి నందనలు తెలిపారు. పరిశోధనకు పూర్తి సహకారం అందించిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గైడ్లకు రూప ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షునిగా పిట్టల పాండు ముదిరాజ్





కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 27): మండల ముదిరాజ్ మహాసభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్ అధ్యక్షతన సంఘం పెద్దలు ఎడ్ల బాబురావు, కాకి రాములు, కాకి దశరథ, కుర్నమోని జయేందర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా ధన్నారం గ్రామానికి చెందిన పిట్టల పాండు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా పెద్దలు మాట్లాడుతూ... ముదిరాజ్‌ల హక్కుల కొరకు సంఘటింతంగా పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో సన్నీళ్ల వెంకటేష్, పులగాజుల లింగం, డిల్లీ శ్రీధర్, గొరైంకల యాదయ్య, కొర్వి సురేందర్, ఎడ్ల ఉదయ్, జంగయ్య, కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీకాంత్,సత్తయ్య, నర్సింహా, కృష్ణయ్య,బాబు,లక్ష్మణ్, ప్రవీణ్,పలు గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ సదర్ సమ్మేళనానికి హాజరైన టి. యు. ఎఫ్. ఐ. డి. సి. చైర్మన్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 27):నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో సికింద్రాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టి యు. ఎఫ్. ఐ. డి. సి. చైర్మన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చీర్యాలలో అత్యంత వైభవంగా గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



కీసర, మేజర్ న్యూస్(అక్టోబర్ 27): కీసర మండలం చీర్యాల గ్రామంలో రామాలయం పునర్నిర్మాణంలో భాగంగా నూతనంగా విగ్నేశ్వర (గణపతి) విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

● ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

అత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో నాలుగు రోజుల పాటు వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం విగ్నేశ్వర విగ్రహ ప్రతిష్ట,ధ్వజ స్తంభం,నాగ దేవత, నవ గ్రహ దేవతా మూర్తుల ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రతిష్ట కార్యక్రమాల్లో బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి,డాక్టర్. మల్లారెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, చంద్ర శేఖర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్, చీర్యాల మాజీ ఉప సర్పంచ్ జిల్లాల తిరుమల్ రెడ్డి,బోడ శ్రీనివాస్ రావు,కోలా బాల్ రాజ్ యాదవ్,రామిడి శ్రీనివాస్ రెడ్డి, నూకల గూడెం సత్తి రెడ్డి, జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది ప్రజలు తరలివచ్చి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ.... భగవంతుని ఆశీస్సులతో రామాలయం పునర్నిర్మాణంలో పాలు పంచుకున్న ప్రతిఒక్కరికి ఆ భగవంతుని ఆశీస్సులు



ఉంటాయని,అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు.ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమతులు ఉంటేనే బాణా సంచా విక్రయాలు

● జోరుగా వెలుస్తున్న పటాకుల దుకాణాలు ● నిబంధనలు తప్పనిసరి అంటున్న అధికారులు ● విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలి ● అనుమతులు లేకపోతే చర్యలు: సిఐ ఎ.వెంకటయ్య




కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): ఏటా దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా వ్యాపారం జోరుగా సాగుతుంది. మరో మూడు రోజుల్లోనే పండుగ ఉండడంతో ఇప్పటికే సందడి మొదలయ్యింది. ఫైర్ క్రాకర్స్ వ్యాపారం చేసే చిన్నా పెద్ద అంతా కూడా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారు. ఇదే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు సూచిస్తున్నారు. పర్మిషన్ తీసుకుని పటాకులు విక్రయించాలని చెబుతున్నారు. విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ సేఫ్టీలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులను ఆదేశిస్తున్నారు.

**అనుమతులు తప్పని సరి:**

పటాకుల దుకాణం ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా ఫైర్, పోలీస్, విద్యుత్ శాఖల,మున్సిపల్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అగ్నిమాపక శాఖకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. అనుమతులు వచ్చిన తర్వాత జనావాసాలకు దూరంగా సరైన వసతులు ఉన్న గోదాములను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. నాగారం,ధమ్మాయి గూడ మున్సిపల్ పరిధి,కీసర మండల పరిధిలో క్రాకర్స్ దుకాణాలు వెలుస్తున్నాయి. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. దుకాణాలకు అనుమతులతో పాటు ఏర్పాటు చేసుకున్న వ్యాపార సముదాయం వద్ద ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు.

**నిల్వలపై నిఘా:**

జనావాసాల మధ్య నిల్వ ఉంచుతున్న ఫైర్ క్రాకర్స్ పై అధికారులు నిఘా పెట్టారు.జనవాసలమధ్య పటాకుల నిల్వలు ఉంచితే చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇండ్లలో గ్యాస్, ఇతర ఫైర్కు సంబంధించి వంటింటి సామగ్రి ఉంటుంది కాబట్టి పటాల నిల్వలు ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.ఎక్కడైనా నిల్వ ఉన్నట్లు సమాచారం వస్తే తనిఖీలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా వ్యాపారులు ఏర్పాటు చేసుకునే తాత్కాలిక దుకాణాలలో అగ్నిమాపక శాఖ సూచించిన నిభందనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

**నిబంధనలు తప్పని సరి: కీసర సిఐ ఎ.వెంకటయ్య**



బాణా సంచా విక్రయ వ్యాపారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. అనుమతులు తీసుకుని వ్యాపారాలు కొనసాగించాలి. విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలి. జనావాసాలకు దూరంగా కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటే మంచిది. ప్రజలు కూడా జాగ్రత్తలు పాటిస్తూ పాటాకులు కాల్చాలి.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



దోమ, మేజర్న్యూస్ (అక్టోబర్ 27): గుండాల గ్రామం నందు కోల చిన్న నర్సయ్య అనారోగ్యంతో మరణించడం ద్వారా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జగత్ రెడ్డి ఆదేశానుసారము ఆయన పెద్ద కుమారుడైన డి వెంకట్రాంరెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం నాడు పరామర్శించి వారి వంతు సహాయంగా రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోల వెంకటయ్య, సుభాష్ నాయక్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కురువ అన్నపూర్ణ, పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ చిన్న మల్లి అంజిలయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు బోయిని బాలరాజ్, కోళ్ల తిరుపతయ్య, మందిరం వెంకటయ్య, కోళ్ల రాము, కోల్ల నర్సయ్య, తుప్పల మల్లయ్య, కోళ్ల రవి, కోళ్ల తిరుపతయ్య, డోకూరి శివయ్య,టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని మనోధారి అని చెప్పి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించనైనది.

## ఉదన్ రావు పల్లి గ్రామానికి

# మట్టి రోడ్డు పూర్తి



దోమ, మేజర్న్యూస్ (అక్టోబర్ 27): మాలిష్ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దోమ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి గ్రామానికి గ్రామ పెద్దల సమక్షంలో మాలీష్ శివ కుమార్ రెడ్డి. గ్రామానికి రాకపోకలు ఇబ్బంది ఉన్నందువలన గ్రామస్తులు పది సంవత్సరాల నుండి గుంతల మయంగా మారి రాకపోకలు గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండేవారు. పది సంవత్సరాల నుండి ఏ రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు పట్టించుకోలేదు ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు కోరిన మట్టి రోడ్డును తన సొంత ఖర్చును భరిస్తానని గ్రామానికి అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డుకు మట్టి పోయడం జరిగింది. గ్రామస్తులు మాలిష్ శివ కుమార్ రెడ్డికి ధన్యవాదములు తెలిపి. గ్రామస్తులు అండగా ఉంటామని మాట ఇవ్వడం జరిగింది. రోడ్డు ఈ కార్యక్రమంలో గొల్ల రమేష్, పుట్టి అంజిలయ్య, గొల్ల గోపాల్, పిచ్చకుంట్ల రమేష్, శ్రీ జంగం గోపాల్, శ్రీనివాస్, గుడిసె ఆంజనేయులు, సయ్యద్ బురాన్,కోస్గి వెంకటయ్య ఎన్ నర్సింలు,రామయ్య గొల్ల శ్రీనివాస్ గ్రామ పెద్దల సమక్షంలో రోడ్డు వేయడం జరిగింది.

# జర్నలిస్టు రాములు గౌడ్ మృతి బాధాకరం...

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వనం నరసింహ




జర్నలిస్టు రాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):ప్రజా టైమ్స్ దినపత్రిక సంపాదకుడు రాములు గౌడ్ మృతి బాధాకరమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వనం నరసింహ అన్నారు. హైదరాబాద్ మహానగరంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జర్నలిస్టు రాములు గౌడ్ కుటుంబాన్ని ఆదివారం వారి నివాసం కుల్కచర్ల మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో దశదిన కర్మలో పాల్గొని ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికా రంగంలో తలదైన శైలితో అందరి మన్ననలు పొందిన రాములు గౌడ్ ఆకస్మికంగా మృతి చెందడం కలచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మొగులయ్య, దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల మండలం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నరసింహులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెల్లాపూర్ మాజీ సర్పంచ్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 అక్టోబర్ 2024

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దబావి వెంకటరెడ్డి ఫస్ట్ వర్ధంతి

## ★పెద్దబావి వెంకటరెడ్డి చిత్రపటానికి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఘన నివాళి




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 27): మాజీ కార్పొరేషన్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దబావి వెంకటరెడ్డి మొదటి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పాత గ్రామపంచాయతీ చౌరస్తాలో బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు పెద్దబావి వెంకటరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....పెద్దబావి వెంకటరెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ అధికారంలోకి రావాలని ప్రతినిత్యం పార్టీ బలోపేతం కోసం పనిచేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్ద భావి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, బాలింగాని జంగయ్య, గట్టు బాలకృష్ణ, రంజిత్, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, సూర్ణ గంటి విజయ్, దిండు శ్రీనివాస్ గౌడ్, కుమార్, కెరగారి శ్రీధర్, గిరి ముదిరాజ్, అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి







అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (అక్టోబర్-27) :ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్ మండల్ కౌన్సిల్ సమావేశం ఆదివారం పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధి రావినారాయణ రెడ్డి కాలనీలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మేరా హరిసింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి హాజరై మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. భారతదేశంలో1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలోనే ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఆ రోజు నుంచి ఈరోజు వరకు నిరంతరం కార్మికుల పక్షాన కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను తీసుకువచ్చిన గొప్ప చరిత్ర ఒక్క ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు. ఈ నెల 31వ తేదీన అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, %దీశీఎ% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, బి ఓ సి నాయకులు డావుల రాములు,సాయిలు,ఈశ్వరయ్య,మధు, కాసిం, కుర్మయ్య,నన్నేసాఫ్, మల్లెపల్లి రవి, లాలప్ప, బాలస్వామి, వెంకటేష్, శీను, లక్ష్మి, శ్రీనివాస్ సాగర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పరిశీలించిన కౌన్సిలర్



ఆమనగల్లు, మేజర్న్యూస్(అక్టోబర్ 27): ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలోని ఉదయ్ నగర్ కాలనీలో కొనసాగుతున్న అండర్గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆదివారం వార్డు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ పరిశీలించారు. కాలనీలో అంతర్గత మురుగుకాల్వలు లేక చాలకాలంగా కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కాలనీవాసుల వినతిమేరకు స్పందించిన కౌన్సిలర్ మున్సిపల్ టీయుఎఫ్ఐడిసి నిధుల నుండి 60 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని కౌన్సిలర్ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలనలో కౌన్సిలర్ వెంట మున్సిపల్ సిబ్బంది షర్ఫోద్దిన్, కాలనీవాసులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గ్యార్మి షరీఫ్ వేడుకలు



ఆమనగల్లు, మేజర్న్యూస్(అక్టోబర్ 27): ఆమనగల్లు పట్టణంలో పీర్ల మసీద్ కాలనీలోని మెహబూబా సుభాని దర్గా వద్ద ఆదివారం గ్యార్మి షరీఫ్ వేడుకలను ముస్లీం, మైనార్టీలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అంజుమనే గులాబీ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ సుభాని దర్గా నుండి జెండాతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గాలో జెండాను ప్రతిష్టించి మత గురువు ఆఫీస్ మౌలానా వాహేద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ మాసూమ్, ముస్లీం, మైనార్టీ నాయకులు రజాక్, ఖాదర్, అజీమ్, కలీం, ఇమ్రాన్, అంజుమనే గులామే కమిటీ సభ్యులు అక్రమ్, అక్సిర్, బాబా, అజహర్, అబ్బాస్, ఆరిఫ్, అమీర్ పాషా, అసద్, అంజద్, సోహెబ్, గౌస్, రావుఫ్, గౌస్ బాషా, ముధసిర్, ముజంమిల్, ఆబేద్, ముబాషిర్ తదితరులు ఉన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధానకార్యదర్శిగా రాజుగౌడ్



కందుకూరు, మేజర్న్యూస్( అక్టోబర్ 27):రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీకాంత్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా కందుకూరు మండలం పులిమామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి పానుగంటి రాజుగౌడ్, కోశాధికారి బి.శ్రీధర్, ఈసీ సభ్యులుగా వెంకటయ్యలను ఎన్నుకున్నట్లు రాజు గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ... పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ సభకు బయలు దేరిన మాల మహనాడు నాయకులు



కందుకూరు, మేజర్న్యూస్ ( అక్టోబర్ 27):ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాలల ఆత్మగౌర వ సభకు కందుకూరు మండలం నుండి మాల మహనాడు నాయకులు బయలు దేరి వెళ్లారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం సభను విజయంతం చేయడానికి వాహనాలలో నాగర్కర్నూల్కు తరలివెళ్లారు.కార్యక్రమంలో మండల మాల మహనాడు నాయకులు గాదే కుమార్, పెరుమల్ల శేఖర్, గాదే యాదగిరి, భర్తకి రాజు, కొలుకుల పాండు, సురేష్లు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ ఎంపిపి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్న్యూస్ (అక్టోబర్ 27): మాడ్గుల మండలం జర్పులతాండ గ్రామపంచాయతికి చెందిన జర్పుల దుబ్లి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్నాయక్, తాజా మాజీ సర్పంచ్ జర్పుల హీరాదేవి, బిఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు జర్పుల విజయ్కుమార్నాయక్, స్థానికులతో కలిసి దుబ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా దుబ్లి కుటుంబీకులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు విజయ్కుమార్నాయక్ మృతురాలి కుటుంబీకులకు అందజేశారు. దుబ్లీ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించినవారిలో నాయకులు జర్పుల బద్యానాయక్, జర్పుల రవినాయక్, రాజునాయక్, సుక్యానాయక్, సాయిరాం, తాండవాసులు తదితరులు ఉన్నారు.

# జ్ఞానమే ఒక నిజమైన స్నేహితుడు

**● ఆత్మవిశ్వాసంతో ఉండాలి ● పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్డ్ జిహెచ్ఎం వెంకటరెడ్డి**

పూడురు మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): పోటీ ప్రపంచంలో మెరుగైన ఉద్యోగం సాధించినప్పుడే బంగారు భవిష్యత్తు ఉంటుందని రిటైర్డ్ జిహెచ్ఎం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఓ వ్యవసాయ క్షేత్రంలో 2002-03 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఉపాధ్యాయులను శాలువ కులమాలతో ఘనంగా సన్మానించారు విద్యార్థులు ఎక్కడెక్కడ ఏ విధులు నిర్వహిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాటా ్లడుతూ.. అపజయాలు రాకుండా ఉండాలంటే జీవితాన్ని సరిగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు కష్టపడితే ఏదైనా సాధ్యమేనన భావన ప్రతి ఒక్కరిలో కలగాలని తెలిపారు ఇతరులతో పోల్చుకోవద్దన్నారు తప్పుల నుంచి గుణపాఠం నేర్చుకుంటామని తెలిపారు సమాజంలో జరుగుతున్న రుగ్మతల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు నీతిగా బ్రతికినప్పుడే విజయం సాధించి సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు జ్ఞానమే నిజమైన స్నేహితుడని గుర్తించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో



పూర్వి ద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్ నర్సిరెడ్డి సాయన్న అష్టావధాని అంజయ్య జి వెంకట్ రెడ్డి కిషన్ లక్ష్మీనరసమ్మ నలిని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నేడు కలెక్టరేట్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 27): ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేశ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నరకం వడ్లతో పాటు దొడ్డు రకానికి రూ.500 బోనస్ అందించాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వానాకాలం రైతు భరోసా ఇవ్వమని చెప్పడంతో రైతుల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ సోమవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉంది

**● సర్కార్ అధికారికంగా సదర్ సమ్మేళనం జరపడం సంతోషం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాములు ● టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్**




మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 27):

యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉందని,యాదవ సోదరులు దీపావళి సందర్భంగా జరుపుకునే సదర్ ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమైన అంశమని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదు, శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా యాదవులకు కాంగ్రెస్ పార్టీ సర్కారు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.



# మాల మహానాడు సభకు

## బయలుదేరిన జిల్లా నాయకులు





సభకు బయలుదేరిన నాయకులు

చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): మాలల ఆత్మగౌరవ సభకు వికారాబాద్ జిల్లా నలుమూలల నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే నాగర్ కర్నూల్ సభకు వికారాబాద్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ మండలాల, నియోజకవర్గాల నుంచి వచ్చినటు వంటి మాల మహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహానాడు అధ్యక్షులు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కడుమూ రు రాజు, ఆర్. రాములు, రత్నం, శ్రీనివాస్ ,కే.అనంతరాములు, వెంకటయ్య, వసంత కుమార్, శివ శంకర్, రామకృష్ణ, ధరూర్ అంజయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొని మాలల ఆత్మగౌరవ సభకు తరలివెళ్లారు.

## నాగారం మున్సిపల్‌గా కమిషనర్ భాస్కర్ రెడ్డి నియామకం

కీసర,మేజర్ న్యూస్(అక్టోబర్,27): నాగారం మున్సిపల్ కమిషనర్‌గా పి. భాస్కర్ రెడ్డి నియమి తులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన రాజేంద్ర కుమార్ గత నెల 30వ తేదీన ఉద్యోగ విరమణ పొందారు. ఆ తర్వాత ఇంచార్జి కమిషనర్ గా దమ్మా యిగూడ మున్సిపల్ కమిష నర్ ఎ.నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. భాస్కర్ రెడ్డి ఇంతకుముందు దేవరకొండ మున్సిపాలిటీలో విధులు నిర్వహించారు.

### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్,27): మేడ్చల్ జిల్లాలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అక్టోబరు 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఆదివారం సాయంత్రం 5గంటలతో పూర్తయ్యాయి. రాష్ట్రంలో మొత్తం 513 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. జిల్లాలో 17,779 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించగా.. వీరిలో అత్యధికులు పరీక్షలకు హాజరయ్యారు.

## రిజర్వేషన్లపై అభ్యర్థనలు చేసుకోవచ్చు

**● జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి ఇందిర**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): తెలంగాణలో స్థానిక సంస్థలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి గల పార్టీలు, ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు, సలహాలు, అక్షేపనలను స్వీకరించడానికి నిర్ణయించా మని జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఆర్. ఇందిర అన్నారు. ఈ నెల 18 నుంచి వచ్చే నెల నవంబర్ 13 వరకు అన్ని పని దినాలలో కార్యాలయ వేళల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీసీ కమిషన్, కార్యాలయం, ఖైరతాబాద్లో దాఖలు చేయాలన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం వచ్చే 7న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ జరుపుతుందన్నారు. ఇందులో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి, బీసీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం పాల్గొంటుందన్నారు. ఆయా కులాల స్థితిగతులపై కమిషన్ బృందానికి వ్యక్తులు, నమోదిత నమోదుకాని అసోసియేషన్లు ఇందులో తమ వాదనలకు వినిపించవచ్చన్నారు. అభ్యర్థులు మెటీరియల్తో పాటు సాక్షాలను, వారి సంబదిత కేసులను పేర్కొంటూ స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనవచ్చని తెలిపారు. ఈ నోటిఫికేషన్కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.జీవోవీ. ఇన్ అనే వెబ్ సైట్లో చూసుకోవచ్చన్నారు.

## రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీస్ సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా మధుకర్ రెడ్డి




నూతన కమిటి సభ్యులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుండి పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీస్ సెంట్రల్ ఫోరం జిల్లా నూతన అధ్యక్షుడు మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం. శివకుమార్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీస్ సెంట్రల్ ఫోరం వికారాబాద్ జిల్లా బాడీ ఎన్నికలు నిర్వహించారు. దీనిలో భాగంగా కె. మధుకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులుగా, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వేమారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్. రమేష్,బి. కృష్ణవేణిలను, జనరల్ సెక్రటరీగా ఎన్ఎం. రామ్, జీన్స్ సెక్రటరీగా ఈ .కృష్ణ, కోశాధికారిగా మల్లేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విశ్వ తేజ, ఆనంద్, పబ్లిసిటీ సెక్రటరీగా శివ సాయి, రాఘవ,దీప ,కులకర్ణి,బి. కిషన్ రెడ్డిలను ,లీగల్ అడ్వైసర్లుగా ఎన్ .బాలరాజును ఇతరత్రా సభ్యులు, ఈసి మెంబర్లను ఎన్నుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 27): దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన కోల చిన్ననరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు మరణించారు. గ్రామ పెద్దలు తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులకు కోల శివప్ప రవి వాళ్లకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం రూ. 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో లో మాజీ ఎంపీటీసీ బాలయ్య, జె. మల్ రెడ్డి, కె.రాచపాల్ రెడ్డి ఆర్ నరసింహారెడ్డి ,డోకుర్ వెంకటయ్య ,దోమ దస్తప్ప, గుడిసె అంజి ,కోళ్ల వెంకటయ్య, మంగలి బసప్ప ,డోకూరు రామయ్య, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు..

## జిన్నారం గేటు నుండి రాళ్ల చిట్టెంపల్లి వరకు ప్రధాన రోడ్డుకు మరమ్మత్తు పనులు

- పనిలో స్వచ్ఛందంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



రహదారిపై గుంతలు పూడిచిన నాయకులు కార్యకర్తలు.

కోటపల్లి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): జిన్నారం గేటు నుండి రాళ్లచిట్టంపల్లి వరకు గల ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో కోటపల్లి నుండి వికారాబాద్ వెళ్లే వాహనదారులకు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన అసెంబ్లీ స్పీకర్ / వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలకు జిన్నారం గేటు నుండి రాళ్ళచటంపల్లి వరకు గల ప్రధాన రహదారిలో పడిన గుంతలను పూడ్చాలని ఆదేశించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తో పాటు జిన్నారం, రాంపూర్, కంకణాలపల్లి గ్రామాలకు చెందిన ఎస్సీ సెల్ అధ్యక్షులు శశి కాంత్, పార్టీ సీనియర్ నాయకులు మహేష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, అక్బార్, నర్సింలు శేట్, జిన్నారం మాజీ సర్పంచ్ మల్లేశం, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు 5 ట్రాక్టర్లు, 2జెసిబి లతో జిన్నారం గేటు నుండి రాళ్ల చిట్టెంపల్లి గ్రామం వరకు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దాదాపుగా 15 కిలోమీటర్ల మేర మరమ్మత్తు పనులను ప్రారంభించి ప్రధాన రహదారిపై పడ్డ గుంతల్లో మొరం వేసి పూడ్చినారు. జిన్నారం గేటు నుండి వికారాబాద్ కు వెళ్లాలంటే ఈ రహదారి ప్రధానమని.. దీపావళి అయిన తర్వాత బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేందుకు మంజూరు చేయబడినట్లు స్పీకర్ నుండి విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా మరో నెల 15 రోజుల్లో వికారాబాద్ కు వెళ్లాలంటే జిన్నారం గేట్ నుండి ప్రారంభమయ్యే ప్రధాన రహదారి పనులు ప్రారంభం చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కోటపల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన మార్గాలను కలుపుకొని వెళ్లే ఈ రహదారి పనులు ప్రారంభమైతే అందరి రాకపోకలు, వ్యాపారాలకు సులువుగా ఉంటుందని అందరూ సంతోషిస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూపు-1 పరీక్షలు

### గ్రూప్ -1 పరీక్షలు మొదలైన నాటి నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు... తాసిల్దార్ గౌతం కుమార్



మొయినాబాద్ మేజర్ న్యూస్:
గత వారం రోజుల నుంచి జరుగుతున్న గ్రూపు-1 పరీక్షలు నగర శివారు మండలంలోని ఆయా కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు మొయినాబాద్ తాసిల్దార్ గౌతర్ కుమార్ తెలిపారు. జోగిపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో 816 గాను 440, కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 1200 మందికి గాను 706గాను, విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళశాలలో 984కు గాను 580, అభ్యర్థులు పరీక్షలు రాసినిట్లు మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ తెలిపారు. ఏడురోజులు జరిగిన పరీక్షల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు మె యినాబాద్ పోలీసుల సహాయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు గత వారం రోజుల నుంచి తమ సిబ్బందితో కలిసి పనిచేసినట్లు గౌతమ్ కుమార్ తెలిపారు. మొయినాబాద్ లో ఏర్పాటు చేసిన పరీక్షలు సజావుగా జరిగేందుకు రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఎంతో సహకరించిందినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి

- పారదర్శకంగా పథకాలు అమలు చేసినప్పుడే అన్ని వర్గాల అభివృద్ధి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 297 ఆదివారాలుగా బోడుప్పల్లో విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులను గుర్తించి, పారదర్శకంగా పథకాలు అమలయ్యే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షించాలని,అప్పుడే సంక్షేమ పథకాల పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా కాకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు.గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, రేవంత్ సర్కార్ ఆచితూచి అడుగులేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను పకడ్బందీగా పారదర్శకంగా అమలు చేయాలని నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



ఆసిఫ్‌ఖాన్‌ను సన్మానించిన మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 27): కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్‌ను మైనారిటీ నాయకులు సన్మానించారు. ఆదివారం మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్, ఎండీ.హాదీ, ఎండీ. మెహెరాజ్, సలావుద్దీన్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సలీం, షేక్ ఖాలీద్, ఎండీ.కరీం అష్రఫ్, షేక్ ఆదిల్, అర్షద్అలీ ఖాద్రి, ఎండీ.సమీర్, షంషీర్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కోర్సుల ప్రవేశాలలో ప్రైవేటు సంస్థల మాయాజాలంలో పడొద్దు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులతి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) తెలంగాణా రాష్ట్రం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక్కదానికే ఏ గ్రేడ్‌తో కూడిన ఐకార్ గుర్తింపు ఉందని ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య స్పష్టం చేశారు.విద్యార్థులు, తల్లితండ్రుల ప్రయోజనార్థం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్లు తెలిపారు. గుర్తింపులేని ప్రైవేటు కళాశాలలతో %ఉజీూఖా% కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకునే దళారుల మాటలు విద్యార్థులు , వారి తల్లిదండ్రులు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అలాంటి వ్యక్తులు, సంస్థలతో విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధం, భాగస్వామ్యం లేదని వివరించారు. ప్రవేశాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, తల్లితండ్రులకి ఆయన సూచించారు. ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ప్రత్యేక కోటాలో ఫీజులు భారీగా తగ్గించడమే కాకుండా... సీట్లు కూడా పెంచామని.. పెంచిన సీట్లను కౌన్సెలింగ్ ద్వారా ప్రతిభ ఆధారం గానే %ఉజీూఖా% రెగ్యులర్, ప్రత్యేక కోటా లో ప్రవేశాలు ఉంటా యని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి మధ్య ద్ళా రీ ల ం , కన్సల్టెంట్ ల పైన ఆధార పడవద్దని, వారి మాయ మాటలని నమ్మ వద్దని ఉపకులపతి మరోసారి సూచించారు. ఇతర అనధికారిక వెబ్ సైట్ లలో లభ్యం అయ్యే సమాచారానికి విశ్వ విద్యాలయానికి సంబంధం లేదని తెలిపారు. పెంచిన ప్రత్యేక కోటాసీట్ల భర్తీ కోసం ప్రస్తుతం ఆన్లైన్ లో దరఖాస్తులు నవంబర్ 1వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని.. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రవేశాలకి సంబంధించిన సమాచారం కొరకు తల్లితండ్రులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్ సైట్ www.pjtsau.edu.in మాత్రమే చూడవ లసింది గా ఉప కులపతి జానయ్య సూచించారు.

# కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి సబిత రెడ్డి



కాశీ విశ్వనాథ్ స్వామి దేవాలయ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 27):మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జల్పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్, వెంకటాపురం గ్రామ సరిహద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాశీ విశ్వనాథ స్వామి వారి ఆలయ నిర్మాణం కోసం సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎల్లవేళలా భగవంతుడి ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భారతమ్మ కొమరయ్య యాదవ్, కాంటెస్టెడ్ కౌన్సిలర్ జిట్టా సంధ్యారాణి రాజా, ఆలయ కమిటీ అధ్యక్షుడు సిలువేరు సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టా రాజు, శ్రీనివాస్ యాదవ్, దండు శ్రీనివాస్, మేకల మల్లేష్, కాల్వ గణేష్ ముదిరాజ్, రాళ్ల బండి కుమార్ గౌడ్, తొట్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి మోదితో అడుగులు వేద్దాం : శిల్ప రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి అసమర్ధ ప్రజాపాలనకు అసంతృప్తిగా ఉన్న తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శిల్ప రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు పోలింగ్ బూత్ల నందు ఇంటింటికి గడప గడపకు ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కేంద్రంలో బిజెపి అందిస్తున్న సుపరిపాలన.. సంక్షేమ పథకాలను వివరిస్తూ అతిపెద్ద పార్టీ అయినా భారతీయ జనతా పార్టీలో సభ్యత్వాలను పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఉత్సవంలా జరుగుతుందని తెలిపారు. ఎక్కడికక్కడ ప్రజలు స్వచ్ఛందంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా 88 00 00 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్ లో వివరాలు జతపరచి బీజేపీ సభ్యత్వం సులువుగా పొందవచ్చని తెలిపారు. ఒకవేళ స్మార్ట్ ఫోన్ లేకుంటే, స్థానిక బీజేపీ కార్యకర్త అందించే పేపర్ ఫాంలో సమాచారాన్ని నింపి పార్టీ సభ్యులుగా పొందే సదుపాయం ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఇప్పటికే తొమ్మిది కోట్ల మంది సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. ఈ నమోదు సంఖ్య మరింత వేగవంతంగా పెరిగే అవకాశం ఉందని బిజెపి పట్ల ప్రజల్లో విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగుల వేస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా శిల్ప రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య రావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నాయకులు గోపి, రాము, సోమశేఖర్, భగవంత్, అనీల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, వెంకటరమణ, జగదీష్, చలపతి, వినోద్, జ్యోతి, శ్రీమతి రేణుక, లహరి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి నూతన సంఘం ఎన్నిక



కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 27): మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి నూతన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కోట చెందు, ఉపాధ్యక్షులుగా గంజి సుధాకర్, గంజి కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శులుగా ఉడుత హరికృష్ణ, నారని శ్రీనివాసులు, కోశాది కారిగా కోట రాజు ,లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంజి చెంద్రయ్య, పాలది రమేష్, నారని శ్రీకాంత్, ఉడుత బాలకృష్ణ, సామల అంజయ్య , ఉప్పల చంద్రశేఖర్, పాలాది భాస్కర్, గడ్డమీది సాయి, కోట వెంకటేష్, సామల రాఘవేందర్ పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో ది ఇన్వెస్టర్ కో టిఐసి అకాడమీ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఫైనాన్షియల్ మార్కెట్ లో పురోగమనానికి దిక్సూచి.. ది ఇన్వెస్టర్ కో నగరంలోని టిఐసి అకాడమీని హిమాయత్ నగర్ లోని, హార్మనీ ప్లాజా,5వ అంతస్తు లో టిఐసి వ్యవస్థాపకులు రక్షత్ గోయల్, టిఐసి మాస్టర్ ఫ్రాంచైజీ నిర్వహకులు విశ్వనాథ్ సామా మరియు అకాడమీ ఫ్రాంచైసీ నిర్వహకులు సంజయ్ దోల్వానీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ టిఐసిని రక్షత్ గోయల్ , హర్షజైన్ వ్యవస్థాపించారు. నూతన ట్రేడర్లు, ఇన్వెస్టర్లు తక్కువ రిస్కుతో పూర్తి సామర్థ్యంతో మార్కెట్లోకి దూసుకుని వెల్లేలా చేయడంలో టిఐసి అగ్రగామిగా ఉంది. వ్యాపార కుటుంబంలో జన్మించిన రక్షత్, హర్ష్ వ్యాపార నైతిక సూత్రాలను, చిన్న వయసు నుండే క్రమశిక్షణతోకూడిన నిర్ణయ శక్తిని అలవరచు కున్నారు. ఇప్పుడు కేవలం 23 ఏళ్ల వయసు లోనే తమ టిఐసిలో ఈ విలువలను అందిస్తున్నారు. టిఐసి అద్భుతమైన ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ స్టార్టప్. ఇది టెక్స్ట్ బుక్ నాలెడ్జికి, ప్రాక్టికల్ అప్లికేషన్కు మధ్య గ్యాపు తొలగిస్తుంది. వాళ్ళ కి ఉన్న ఫైనాన్స్ నాలెడ్జి తో నష్టం కలిగించని ఎంటర్ ప్రెన్యూర్షిప్ను పెంపొందిస్తుంది. సత్వర నిర్ణయాలు తీసుకోవడం, వెంటనే అమలు చేయడం గురించి తెలుసుకుంటారు. వారు సవాళ్లను గుర్తించి పరిష్కారం చేయడంలో సమయము వృధా కాకుండా చేస్తారు. అయితే వీరికున్న నాయకత్వ శైలితో ఎంతో మందిని డైనమిక్ సిబ్బందిగా తయారు చేసుకున్నారు. దాని వల్ల అవసరమైనప్పుడు చొర వతో సమర్ధతతో ఎల్లప్పుడూ ముందుకు సాగే పటిష్టమైన ఒక బృందంపై దృష్టి సారిస్తోంది. ఒకే ఒక్క దృక్కోణంతో పనిచేసే బృందాన్ని పెట్టుకోవాలని నేను అనుకుంటాను. అయితే పరిష్కారం ప్రాధాన్యతతెలుసుకుని ముందుకు సాగుతూ ఆలోచనలతో ఎల్లప్పుడూ అధ్యయనం చేస్తూ ఉండాలి అని ప్రతి ఒక్కరికి ఫైనాన్షియల్ మార్కెట్ ట్రేడింగ్ అందుబాటులో ఉండాలన్న ఏకైక లక్ష్యంతో టిఐసి అనేక అవకాశాలు గల బృహత్ ప్లాట్ఫాంను అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల వ్యక్తులు ట్రేడింగ్ నేర్చుకోవడానికి, ప్రాక్టీసు చేయడానికి, సంపాదించు కోవడానికి తద్వారా ఇండియాలో యాక్టివ్ ట్రేడర్ల పరిమాణం పెంచడానికిఐసి (ది ఇన్వెస్టర్ కంపెనీ) ద్వారా సాధ్యమవు తుంది. ఫైనాన్షియల్ మార్కెట్లలో ప్రతి వ్యక్తికి నాలెడ్జి, స్కిల్స్, మార్కెట్లలో సంక్లిష్టతలను అధిగమించి విశ్వాసాన్ని, విజయాన్ని సాధించడానికి దారి చూపడమే మా లక్ష్యం రక్షత్, హర్ష్ సంస్కృతిని గౌరవిస్తే విజయం సాధించ వచ్చని విశ్వసిస్తారు. స్టాక్ మార్కెట్లో సామాన్య ప్రజలు ఎలా పెట్టుబడి పెట్టుకోవాలో తెలుసుకోడానికి, ప్రాక్టీసు చేసుకోడానికి, స్టాక్ మార్కెట్లో విజయం సాధించడానికి టిఐసి సహకరిస్తుంది.



మరో ముఖ్య విషయం ఏమిటంటే టిఐసి మొదటి ఇంటర్నేషనల్ ఫ్రాంచైజీని దుబైలో ప్రారం భించబోతోంది. ఇది ఈ కంపెనీ గ్లోబల్ విస్తరణలో ప్రధానమైన తొలి అడుగు. విజయం అనేది మార్కెట్ని కేవలం ఆదిపత్యం చేయడమే కాకుండా దానికి మీరు అనుసరించే మార్గం కూడా ముఖ్యంగా ఉండాలని రక్షత్ నొక్కి చెప్పారు.స్టాక్ మార్కెట్లో పాఠాలు నేర్చుకుని, ప్రాక్టీసు చేసుకుని విజయం సాధించాలనుకునే వారి కోసం టిఐసిమొదటి ఇంటర్నేషనల్ ను ప్రారం భిస్తోంది.మార్కెట్లో లాభాలు సంపాదించడం విజయం కాదు, నీ సొంత మార్గం సంపాదించుకోవడం ముఖ్యం అని రక్షత్ చెబుతారు. మిగితా వారి కంటే మేం భిన్నంగా, ప్రాక్టికల్, రిస్క్ లెర్నింగ్ను అందిస్తున్నాం. మా విద్యార్థులు వర్చువల్ క్యాపిటల్ను ఉపయోగించి రియల్ టైమ్ మార్కెట్ డేటాను ఉప యోగించి ట్రేడింగ్ చేస్తారు. దీనివల్ల వారికి ఆర్ధిక నష్టం లేక పోయినా మంచి అనుభవం వస్తుంది. ఈ విధంగా మా విద్యార్థులు చార్టులను విశ్లేషిం చుకుని లాభదా యకమైన ట్రేడ్లను ఎంచుకుంటారు. మా ట్రేడింగ్ ప్లాట్ఫామ్తో టిఐసి ద్వారా మా విద్యార్థులు స్వ యంగా ట్రేడింగ్ చేస్తారు. గేమ్ ఛేంజరా? ఎలడి ద్వారా వచ్చిన లాభాలను రియల్ టైమ్గా విద్యార్థులకు చెల్లిస్తాము. దీని వల్ల విద్యార్థులు తమ డబ్బు కోల్పోకుండా నిజమైన మార్కెట్ పరిస్థితులను పరిశీలించుకునే నైపుణ్యాలను పెంచుకుని మార్కెట్ల నుంచి నిజమైన లాభాలను పొందే అవకాశము పొందుతారు.అని అన్నారు.

# వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



మొయినాబాద్ మేజర్ న్యూస్ : అర్ధరాత్రి గొర్రెల మందపై దాడి విది కుక్కలు చేసి 15 గొర్రెల పీకుతున్న సంఘటన మొయినాబాద్ మండల పరిధిలోని అప్పోజిగూడ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తుడు గొర్రెల కాపరి గొల్లగూడెం పెంటయ్య తెలిపిన వివరాల ప్రకారం పెంటయ్య రోజు లాగానే తన గొర్రెలను మేపుకొని వచ్చి తన గ్రామంలో గొర్రెల దొడ్డిలో కొట్టి ఇంటికి వెళ్లి తిని వచ్చి రాత్రిపూట గొర్రెల మంద దగ్గరనే నిద్రిస్తున్నాడు అర్ధరాత్రి అకస్మాత్తుగా సుమారుగా 10 15 వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేసి గొర్రెల కడుపులో నుంచి పేగులు బయటపడేలా చేరి చంపేశాయని పెంటయ్య లబోదిబోమని రోదిస్తున్నాడు మృతిచెందిన గొర్రెల విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలిపాడు ఈ విషయంపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక రోదిస్తున్నాడు గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్న తనకు జరిగిన నష్టాన్ని గమనించి ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరారు

## గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి : కొండ విశ్వేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా బిజెపికి అనుకూలంగా పవనాలు వేస్తున్నాయి కాబట్టి తెలంగాణ రాష్ట్రంలోనూ పార్టీని బలోపేతం చేయాలంటే గ్రామస్థాయి నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు రంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ గా నియమితులైన తర్వాత మొదటిసారి ఆయన మొయినాబాద్ మండలాన్ని సందర్శించారు ఈ సందర్భంగా మొయినాబాద్ మండల బిజెపి పార్టీ నాయకులు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్రత్నం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్వల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి నీ శాలువా పూలమాలలతో సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని దేశంలో శాంతి భద్రతలు రోజు రోజుకు బలపడుతున్నాయని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడుతూ దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తేవాలంటే గ్రామస్థాయి నుండి బిజెపి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు గ్రామాల్లో కష్టపడి పార్టీని బలోపేతం చేసినవారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి రాములు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జి ఎం విజేత సూపర్ మార్కెట్‌ను ప్రారంభించనున్న
## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకరపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) శంకర్పల్లిలోని చేవెళ్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న జిఎం విజేత సూపర్ మార్కెట్ను సోమవారం రోజున సాధన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభిస్తున్నట్లు సూపర్ మార్కెట్ నిర్వాహకులు గోవింద్ రెడ్డి, మల్లారెడ్డి, చంద్రయ్య, సుధాకర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ తో పాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే రత్నంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభమయ్యే జీఎం విజేత సూపర్ మార్కెట్లో ప్రజలకు సరసమైన ధరలకు వస్తువులు లభిస్తాయి అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ ఆర్చరీ క్రీడా అసోసియేషన్ నూతన కార్యవర్గం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఎన్నికలు హైదరాబాదు మాసబ్ ట్యాంక్, లో జరిగాయి ఈ ఎన్ని కలలో అధ్యక్షులు :టి . రాజు అడ్వకేట్ ఉపా ధ్యక్షులు డా. ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ పూర్వ వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవి ద్యాలయం ప్రధాన కార్యదర్శి పి . అరవింద్ కుమార్ కోశాధికారి, . కంచర్ల సత్యప్రసాద్, సహాయ కార్యదర్శి ఎస్. విజయకుమార్ రెడ్డి ప్రముఖ పాత్రికే యులు ఎన్నికైనారు వీరందరూ అధ్యక్షులు టి రాజు ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది గత రెండు పర్యాయాలుగా తెలంగాణ ఆర్చరీ సంఘానికి ఉపాధ్యక్షులుగా అలాగే గత 40 సంవత్సరాల పాటు అనేక క్రీడా సంఘాలకు తన సేవలు అందజేశారు. అట్లే అనేక సంక్షేమ సంస్థలలో తన సేవలు అందిస్తున్నారు. ఉపాధ్యక్షులు డా. ఎల్ బి . లక్ష్మీకాంత్ రాథోడ్ పూర్వ వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవిద్యాలయం. వివిధ క్రీడా రంగాలలో విశేష అనుభవం ఉన్నవారు. సీనియర్ ప్రొఫెసర్ వ్యాయామ విద్య. ప్రధాన కార్యదర్శి పి . అరవింద్ కుమార్ పూర్వ ఆర్చర్ క్రీడాకారుడు. కోశాధికారి కంచర్ల సత్యప్రసాద్ రంగారెడ్డి జిల్లా ఒలంపిక్ సంఘ సంయుక్త ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి పలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మరియు బొకేలతో సత్కరించారు.